క్లుప్తంగా

పెరటి కోళ్లు పంపిణీ



పెరటి కోళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక మండల మహిళా సమాఖ్య భవనం ఆవరణలో స్వయం శక్తి సంఘాలకు పెరటి కోళ్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం ననవల ప్రసాదరావు మాట్లాడుతూ.. పెరటి కోళ్లతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఒక్కో యూనిట్ ధర రూ.3,970 ఉందని, కోళ్ల పెంపకానికి లబ్ధిదారులకు దాణా, మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు.

కళ్లద్దాలు పంపిణీ



పంపిణీ చేసిన కళ్లద్దాలతో విద్యార్థులు

నందిగాం: వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు శనివారం పంపిణీ చేశారు. గతంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, 30 మంది విద్యార్థులకు కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. హెచ్ఎం వై.హరిబాబు ఆధ్వర్యంలో ఆప్తాలమిస్ట్ రంగారావు పంపిణీ చేశారు.

ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కాశీబుగ్గ: ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. ఈ మేరకు పలాసలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌బాబుతో కలిసి ప్రచార పోస్టర్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సేవా అవార్డు



హెచ్‌సీ రామారావుకు అవార్డు అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: పట్టణంలోని పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న హెచ్‌సీ టి.రామారావుకు హైదరాబాద్‌కు చెందిన మాతృదేవోభవ మానసిక వికలాంగుల పాఠశాల సౌజన్యం పద్మసేవా అవార్డును ప్రదానం చేశారు. ఈ మేరకు పాఠశాల నిర్వాహకులు హెచ్‌సీని శనివారం కలిసి అవార్డు అందించారు. అనాథ శవాలకు సొంత ఖర్చులతో దహన సంస్కారాలు నిర్వహిస్తూ మానవత్వం చాటుకుంటున్న రామారావు సేవలను గుర్తించి అవార్డు అందజేసినట్లు తెలియజేశారు. రామారావును పలువురు అభినందించారు.

జగనన్న కాలనీ పరిశీలన



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి: మండలంలోని కురుడు పంచాయతీ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ పరిశీలన చేశారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా పలువురు అధికారులతో పంచాయతీలోని పాకివలస, చాపరికొత్తూరు గ్రామాల్లో ఇళ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడి సూచనలు చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పాపినాయుడు, ఎంపీటీసీ చుక్క లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ శివాజీనగర్‌లో ఉన్నటువంటి షిరిడీ సాయిబాబా ఆలయం ఏడో వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టు చైర్మన్ దువ్వాడ శ్రీధర్‌బాబా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన వేల మంది భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్

కవిటి: త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లా స్థానిక సంస్థల కోటా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ సూచించారు. మండలంలోని బల్లిపుట్టుగలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అధ్యక్షతన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ.. సీతంరాజు సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించడం సమష్టి బాధ్యతగా గుర్తించాలన్నారు. అలాగే స్థానిక సంస్థల కోటాలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న నర్తు రామారావును అత్యధిక మెజారిటీతో గెలింపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ మద్దతు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, కార్పొరేషన్ల చైర్మన్లు సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి, పేరాడ తిలక్, మామిడి శ్రీకాంత్, మండల కన్వీనర్ కె.ప్రకాష్, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం ఎంపీపీలు పైల దేవదాసరెడ్డి, డాక్టర్ ఎన్.దాస్, బోర పుష్ప, ఇచ్ఛాపురం ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, వైస్ చైర్మన్ నీలయ్య, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, నేతలు కారంగి మోహనరావు, ఉప్పాడ రాజు, నర్తు ప్రేమ్‌కుమార్, లద్ధుకే షపాత్రో, మద్దు రాజారావు, పూడి లక్ష్మణరావు, పి.సీలాచలం, పి.జయరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత న్యాయ సేవలు



మాట్లాడుతున్న సివిల్ జడ్జి అనూరాధ

- సీనియర్ సివిల్ జడ్జి అనూరాధ

మందస: పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందివ్వడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.అనూరాధ(శ్రీకాకుళం) అన్నారు. మండలంలోని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలకు అన్యాయం జరిగినప్పుడు కోర్టును ఆశ్రయిస్తే ఉచితంగా న్యాయసేవలు అందజేయడం జరుగుతుందన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరుచుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో వినియోగదారులకు మోసాలు జరుగుతున్నాయని, వీటి నుంచి రక్షించుకోవడానికి వినియోగదారుల చట్టాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు చట్టం, న్యాయం, ఇండియన్ పీనల్ కోడ్ తదితర అంశాలను తెలుసుకోవాలన్నారు.

కిడ్నీవ్యాధి పరీక్షలు చేసుకోవాలి

ఉద్దానాన్ని కిడ్నీవ్యాధి పట్టి పీడిస్తోందని జడ్జి అనూరాధ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవిజ్ఞాన సదస్సు అనంతరం జరిగిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్దానవాసులు తప్పనిసరిగా కిడ్నీవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా వైద్యసేవలు, మందులు అందజేస్తోందన్నారు. ముందుగానే జాగ్రత్త పడితే లైఫ్ స్పాన్ పెంచుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. వైద్య శిబిరంలో 848 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, కాశీబుగ్గ రూరల్ సీఐ శంకరరావు, న్యాయవాది పిండి వెంకటరావు, సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం, మందస పీహెచ్‌సీ, హరిపురం సీహెచ్‌సీ వైద్యులు మద్దిల సంపత్‌రావు, టి.శైలజ, స్వరాజ్యలక్ష్మి, ఎల్టీ వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాలానుగుణంగా మార్పులు అవసరం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి హరిత

నందిగాం: మారుతున్న కాలానికి అనుగుణంగా మనం కూడా మారాల్సిన అవసరం ఉందని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత అన్నారు. మండలంలోని లఖిదాసుపురం, నర్సిపురం ఉన్నత పాఠశాలల ఆవరణలో న్యాయసేవా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎస్ఐ మహ్మద్ అమిర్ ఆలీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు చిలుకు కృష్ణారావు, హేమలత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవి ధర్మారావు, నందిగాం, కాపు తెంబూరు హెచ్ఎంలు హరిబాబు, ఎం.రామారావు, బొంగి మోహనరావు, పిరియా ధర్మారావు, మాదిన కృష్ణారావు, సచివాలయ సిబ్బంది తిరుపతిరావు, త్రివేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మెహర్ బాబా జయంతి



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ గిరిబాబు తదితరులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి గాంధీనగర్‌లో అవతార్ మెహర్ బాబా జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అనంతరం మధ్యాహ్నం మహాన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మెహర్‌బాబా కేంద్ర అధ్యక్షుడు నెమలిపురి తేజేశ్వరరావు, కార్యదర్శులు రవి కొంచాడ, పద్మావతి పెంటారావు, కొత్తపల్లి రమేష్, సుకన్య, చక్రవర్తి, శివరాం, ఖగపతి, వాలి, దానేటి పద్మజ, దున్న గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

మెహర్ బాబా జయంతిని పురస్కరించుకొని పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో ఉన్నటువంటి రోగులకు పండ్లు, రొట్టెలు శనివారం పంపిణీ చేశారు. కొత్తపల్లి రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, కమిషనర్ టి.రాజగోపాలరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ఎం.భాస్కరరావు, ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మేఘనా తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో కడియాల పద్మ

కవిటి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కడియాల పద్మ ఆధ్వర్యంలో శనివారం సజావుగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అందిస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సభలో వివరించారు. వివిధ శాఖలకు సంబంధించి తమకున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ప్రజాప్రతినిధులు కోరారు.

కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పి.నేతాజీ, కర్రి గోపయ్య, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, ఎంపీడీవో సూర్యనారాయణ, డీటీ రామచంద్రరావు, ఎంఈవో ధనంజయ మజ్జి, ఉద్యానశాఖ అధికారి పి.మాధవీలత, వ్యవసాయాధికారి ఆర్‌ఈసీహెచ్ ప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ పి.రామ్‌జీ, డాక్టర్ శశాంక్, డాక్టర్ తేజ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కవిటి: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామని కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామిరెడ్డి అన్నారు. మండలంలోని కొజ్జిరియా టోల్‌ప్లాజా వద్ద పలు వాహనాలను శనివారం తనిఖీ చేశారు. పొరుగున ఉన్న ఒడిశా నుంచి అక్రమ మద్యం, నగదు వంటివి మన రాష్ట్ర పరిధిలోకి రాకుండా ముందస్తుగా అన్ని వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. వాహనదారులు నిబంధనల మేరకు పోలీసులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం సీఐ ప్రసాద్, కవిటి ఎస్ఐ కె.రాము తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన



కంచిలి: పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న డీఎస్పీ శివరామిరెడ్డి

కంచిలి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామిరెడ్డి శనివారం పరిశీలించారు. ఆయనతో పాటు సోంపేట సీఐ రవిప్రసాద్, ఎస్.ఐ ఎస్.చిరంజీవి, పాఠశాల హెచ్ఎం సీతారాంనాయుడు తదితరులు ఉన్నారు.

సోంపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ ఎం.శివరామిరెడ్డి పరిశీలించారు. ప్రత్యేక ఏర్పాట్లు, పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఆయనతో పాటు సీఐ ఆర్.రవిప్రసాద్, ఎస్ఐ ఎస్.బాలరాజు తదితరులు ఉన్నారు.

సచివాలయ ఉద్యోగికి మెమో



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

కంచిలి: మండలంలోని జలంత్రకోట గ్రామ సచివాలయం పరిధిలో విధులకు హాజరై, మూమెంట్ రిజిస్టర్‌లో ఇచ్ఛాపురం పీఆర్ డీఈఈ కార్యాలయానికి వెళ్లినట్లు తప్పుడు సమాచారం ఇచ్చిన ఇంజినీరింగ్ అసిస్టెంట్ వసంత్‌కు మెమో జారీ చేసినట్లు ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. జలంత్రకోట, గోకర్ణపురం గ్రామ సచివాలయాలను ఎంపీడీవో శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు పట్టికలు, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించినప్పుడు ఈ విషయం బయటపడింది. ఉద్యోగులు పక్కాగా విధులు నిర్వహించాలని, లేదంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఒత్తిడిని జయిస్తే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు సూచనలిస్తున్న గణపతిరావు

కవిటి: విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలరని వ్యక్తిత్వ వికాస శిక్షకుడు రాంబుడ్డి గణపతి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పబ్లిక్ పరీక్షలకు ఏవిధంగా ప్రిపేర్ కావాలనే అంశంపై విద్యార్థులకు శనివారం సూచనలు చేశారు. యోగా, ధ్యానంతో మానసిక ధృడత్వం, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాజేశ్వరరావు, అధ్యాపకులు నరసింహ కుమార్‌దాస్, జి.పాపారావు, కె.కరుణశ్రీ, డి.అనసూయమ్మ, పి.హరి, జి.విష్ణుమూర్తి, బొర్ర శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలు

సోంపేట: మండలంలోని బారువ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 27వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.

తక్షణ సాయం అందజేత

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని అక్కుపల్లి గ్రామానికి చెందిన ఎం.ధనలక్ష్మి కిడ్నీవ్యాధితో ఇటీవల మృతి చెందింది. దీంతో వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సాయంగా మంజూరైన రూ.10 వేల చెక్కును మృతురాలి కుటుంబ సభ్యులకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల చేతులమీదుగా శనివారం అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడ సోమేశ్వరరావు, మద్దు శాంతమూర్తి, మద్దు లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం నేడు

సోంపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలి



అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని కిష్టుపురం గ్రామంలో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లు లేనివారిని గుర్తించి స్థలం మంజూరుకు దరఖాస్తు చేయించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బొడ్డు వెంకటరమణ, బొడ్డు చెంచు, అప్పలరాజు, నూక సత్యరాజ్, సుంకరి జనార్దన, బొడ్డు అప్పన్న, కాళ్ల సంజీవరావు, కింజరాపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు



ఇచ్ఛాపురం: సాయిరాజ్‌ని కలిసిన తాడి అదిరెడ్డి, ప్రత్తి అన్వేషలు



ఇచ్ఛాపురం: వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్‌ను సత్కరిస్తున్న పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు

ఇటీవల వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనవారిని ఆ పార్టీ నాయకులు, వివిధ వర్గాల వ్యక్తులు శనివారం అభినందించారు. అందరితో సమష్టిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల అధ్యక్షులు మాట్లాడుతూ.. తమకు పదవి రావడానికి కృషి చేసిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని వెల్లడించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజును అభినందిస్తున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కిల్లి కృపారాణి, తిలక్ తదితరులు

ఎల్లమ్మ యాత్ర ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాసరావు తదితరులు

కాశీబుగ్గ: పలాస జామి ఎల్లమ్మ ఆలయం వద్ద జరగనున్న జామి యాత్రకు సంబంధించి ఏర్పాట్లను కాశీబుగ్గ సీఐ గుగ్గిలాల శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. మార్చి 1వ తేదీన యాత్ర జరగనున్న నేపథ్యంలో ఇన్ గేటు, అవుట్ గేటుతో పాటు భక్తులకు క్యూలైన్లు, వీవీఐపీ పాస్‌లకు సంబంధించిన విషయాలు చర్చించారు. వ్యాపారులు అధిక ధరలకు విక్రయించకూడదని, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యవహరించాలని సూచించారు. యాత్ర జరిగిన రోజు కేవలం కాలినడకన వచ్చినవారికి మాత్రమే అవకాశం కల్పిస్తామని, ఇతర వాహనాలను పాత జాతీయ రహదారిపై మళ్లిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాలరావు, హెచ్‌సీ బిడ్డిక కోటేశ్వరరావు, గూన మన్మథరావు, కొత్తకోట వంశీయులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



గోవిందరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

కోటబొమ్మాళి: మండలంలోని ఎలమంచిలి ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు గోవిందరావు తండ్రి సన్యాసి ఇటీవల మరణించారు. దీంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. ఆయనతో పాటు పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, జిల్లా రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరామరాజు, సర్పంచ్ సుంకరి జనార్దన, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, మొజ్జాడ శ్రీనివాస్ ఉన్నారు.

బేటీ బచావో.. పడావో



బాలికలను కాపాడుకుందామని కొళిగాం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వై.కల్యాణి అన్నారు. మండలంలోని కేదారిపురం, ముచ్చింద్ర ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్త హీనతతో బాధపడుతున్న బాలికలను ప్రత్యేకంగా గుర్తించి వారికి పోషకాహారాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. 18 ఏళ్లు నిండకుండా అమ్మాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అనంతరం గుడ్‌టచ్–బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు కరగాన సత్యమయ్య, కె.సుహాస్‌చంద్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

– ఇచ్ఛాపురం రూరల్

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కవిటి: రాజపురం సబ్‌స్టేషన్ కవిటి టౌన్ ఫీడర్ పరిధిలోని ప్రగడపుట్టుగ, కవిటి, రామయ్యపుట్టుగ, కొత్తపాలెం, కొత్తూరు, చండిపుట్టుగ, రాజపురం గ్రామాలకు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.